

“ శ్రద్ధ అనేది మానవుడిని లోతైన అగాధంలోకి నెట్టేస్తుంది”

# Dr.PRK పవర్

పోరాడితే పోయెదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప




సంపుటి : 01 సంచిక : 341 | శనివారం 12 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 4

# విద్యే జీవితాన్ని మారుస్తుంది..

- అసెంబ్లీలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమన్న సీఎం
- ప్రత్యేక విద్యా కమిషన్ ఏర్పాటు చేశామని వెల్లడి
- 28,163 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 28.77 లక్షల మంది విద్యార్థులున్నట్లు వెల్లడి
- ఏడాదిలో 11 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చినట్లు ప్రకటన
- 10,600 మంది టీచర్లకు 55 రోజుల్లో నియామక పత్రాలిచ్చినట్లు వెల్లడి



**హైదరాబాద్, పవర్ న్యూస్**

విద్యే జీవితాలను మార్చే శక్తి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుకు దూరమైతే ఎంత ఆస్తి ఉన్నా సామాజికంగా వెనుకబడే పరిస్థితి ఉంటుందని చెప్పారు. 2024లో నిర్వహించిన సీపెక్ సర్వేలోనూ ఇదే విషయం వెల్లడైందన్నారు. అక్షరం ఒక్కటే మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చుతున్నామని అసెంబ్లీలో తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థలోని లోపాలను సరిదిద్దేందుకు ప్రత్యేక విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా కొత్త మార్గదర్శకాలు రూపొందించేందుకు కేశవరావు కమిటీని నియమించినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 28,163 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 28.77 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని వివరించారు. వీరికి 1.57 లక్షల మంది సిబ్బంది సేవలు అందిస్తున్నారని చెప్పారు. జెన్ జీతో పాటు జెన్ ఆల్ఫా, జెన్ బీటా తరాల భవిష్యత్తును తరగతి గదుల్లోనే తీర్చిదిద్దుతామని అన్నారు. ఉపాధ్యాయుల నియామకంలో తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో 7,857 మంది టీచర్లను మాత్రమే నియమించిందని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 11 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చామని వెల్లడించారు. ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా 55 రోజుల్లో 10,600 మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించామని తెలిపారు. రైట్ టు ఎడ్యుకేషన్ ప్రకారం 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలి, తెలంగాణలో 17 మందికే ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని వివరించారు.

విద్యా రంగానికి గతంలో తగ్గుతూ వచ్చిన బడ్జెట్ కేటాయింపులను తమ ప్రభుత్వం పెంచుతోందని సీఎం చెప్పారు. అసెంబ్లీ సభ్యులు ఇచ్చిన సూచనలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తెలంగాణ విద్యార్థులను తయారు చేయడమే లక్ష్యమన్నారు. దేశంలో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలకు పునాదులు వేసిన పండిట్ నెహ్రూ ఆలోచనలతో ముందుకు సాగుతామని తెలిపారు. భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# దళితులు ఇంటికి వచ్చినందుకు పసుపు నీళ్లతో శుద్ధీకరణా? ఇది దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించడమే..

- డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులు బహిరంగ క్షమాపణ చెప్పే వరకు మా పోరాటం ఆగదు



**వరంగల్, సెప్టెంబర్ 11:**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, దళితులు ఇంటికి వచ్చినందుకు పసుపు నీళ్లతో శుద్ధీకరణ చేయడం అత్యంత అవమానకరమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. జిల్లా డీసీసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథులుగా డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డి గారు, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆయూబ్ గారు, టీపీసీసీ అధికార ప్రతినిధి మానవతా రాయిగారు హాజరై ఈ శుద్ధీకరణ కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండించారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఇలాంటి చర్యలను సహించబోమని డాక్టర్ రామకృష్ణ స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులు బహిరంగ క్షమాపణ చెప్పే వరకు మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. నెలైనా, ఏడాదైనా, రెండేళ్లైనా దళితుల ఆత్మగౌరవం కోసం పోరాటం కొనసాగుతుందని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు.

# అల్పపీడనం ఎఫెక్ట్.. తెలంగాణలో నేడు, రేపు భారీ వర్షాలు!

- ఉత్తర, తూర్పు జిల్లాలపై అధిక ప్రభావం
- హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక



వివరాలు 2 లో..

# వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టం: భట్టి



వివరాలు 2 లో..

# పురపాలక పాలనలో ట్రాన్స్‌జెండర్లు..

## అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం

- మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం
- తెలంగాణ మున్సిపాలిటీల చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- హైదరాబాద్ వెలుపల 9 కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్‌జెండర్‌కు ప్రాతినిధ్యం
- ప్రజా జీవితంలో భాగస్వామ్యం కల్పించడమే లక్ష్యమన్న ప్రభుత్వం
- బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ, సీపీఐ సభ్యులు



2

# హైదరాబాద్‌లో ఆస్తి కొంటున్నారా?

- హైదరాబాద్‌లో హైడ్రా కొత్త వెబ్ పోర్టల్ ప్రారంభం
- అందుబాటులో చెరువుల పూర్తిస్థాయి నీటిమట్టం, బఫర్ జోన్ వివరాలు
- వరద ముంపు ప్రాంతాల మ్యాపులు, వర్షపాతం సమాచారం కూడా..
- భూ రికార్డుల కోసం ‘భూ భారతి’ పోర్టల్‌కు అనుసంధానం

2



# దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణం

## అసెంబ్లీకి రాకుండా బీఆర్ఎస్ రచ్చ : హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి




(హన్మకొండ -- పవర్)

బీఆర్ఎస్ పార్టీ బీజేపీ నడుస్తున్న బాటలోనే పయనిస్తోందని, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న దళిత వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అవమానించేలా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యవహరించడం క్షమించరాని నేరమని కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళితులపై వివక్ష ప్రదర్శిస్తున్న బీఆర్ఎస్ తీరును రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు.హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతంలో దళితులు నడిచిన ప్రదేశాలను బీఆర్ఎస్ కార్యకర్తలు పసుపు నీళ్లతో శుద్ధి చేయడం అనాగరిక, మూఢనమ్మకాల చర్య అని మండిపడ్డారు. సమాజంలో అంటరానితనాన్ని ప్రోత్సహించేలా వ్యవహరించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.

### దళితులను కేసీఆర్ మోసం చేశారు

కేసీఆర్ మొదటి నుంచీ దళిత వ్యతిరేక వైఖరితోనే వ్యవహరించారని వెంకట్రామిరెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే దళితుడినే మొదటి ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి దగా చేశారని, ప్రతీ దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి ఇస్తామని చెప్పి మాట తప్పారని గుర్తుచేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ రాజయ్యను ఎటువంటి సరైన కారణం లేకుండానే ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి దళితులను తీవ్రంగా అవమానించారన్నారు. తమ కేబినెట్‌లో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించలేదని ఆరోపించారు.అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తానని కేసీఆర్ వ్యాఖ్యానించడం ద్వారానే దళితుల పట్ల ఆయనకున్న వ్యతిరేకత స్పష్టమైందన్నారు. దళిత నేత అయిన సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క ఎదుగుదలను చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లోకి ఫిరాయింపులకు ప్రోత్సహించారని విమర్శించారు.
శాసనసభ సమావేశాలకు హాజరుకాకుండా తప్పించుకోవడానికే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద రచ్చ చేశారని దుయ్యబట్టారు. “బడికి వెళ్లని వారిని బడి దొంగలు అన్నట్లే.. ప్రజల సమస్యలపై చర్చించే అసెంబ్లీ సమావేశాలను ఎగ్గొడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, కేసీఆర్‌ను ప్రజలు ‘అసెంబ్లీ దొంగలు’ అని పిలుస్తున్నారు” అని ఎద్దేవా చేశారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులు, అధికారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం దారుణమన్నారు. బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థంగా తిప్పికొడుతోందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతి ఇంటికీ 10కి పైగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,19,931తో దేశంలోనే 2వ స్థానంలో ఉందని, త్వరలో 1వ స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ పాలనకు ప్రజల మద్దతు ఉమ్మడి:

అనంతరం కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ.. ఒక స్వతంత్ర రాజకీయ సర్వే ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు 41.1 శాతం ప్రజామోదం లభించిందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు మరో 10 ఏళ్లపాటు కాంగ్రెస్ సర్కారునే ఆశీర్వదిస్తారని చెప్పారు. తెలంగాణ తలసరి ఆదాయంలో త్వరలో కర్ణాటకను అధిగమించి 1వ స్థానానికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక, ఆరోగ్య సూచీల్లో రాష్ట్రం ముందంజలో ఉన్నట్లు ప్రపంచ బ్యాంక్, ఆర్బీఐ, నీతి ఆయోగ్, కేంద్ర ప్రభుత్వాలు ధ్రువీకరించాయని, వీటిని జీర్ణించుకోలేకే ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేస్తున్నాయని తెలిపారు.
ఈ విలేకరుల సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బందెల భద్రయ్య, ఆరూరి సాంబయ్య, వీసం సురేందర్ రెడ్డి, మహమ్మద్ రహమతుల్లా, హర్షం అశోక్, మేడారపు సుధాకర్ నేత, అచ్చ వర్ష, రోషన్ గైక్వాడ్, కుమ్మరి రవి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఆస్తి కొంటున్నారా?

## హైడ్రా కొత్త పోర్టల్‌లో ఎఫ్‌టీఎల్ వివరాలు చెక్ చేసుకోండి

హైదరాబాద్, పవర్ న్యూస్

హైదరాబాద్ పౌరులకు కీలక సమాచారాన్ని ఒకే వేదికపై అందించే దిశగా హైడ్రా కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా శుక్రవారం తన అధికారిక వెబ్‌సైట్/పోర్టల్‌ను ప్రారంభించింది. ఏజెన్సీ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఈ పోర్టల్‌ను ఆవిష్కరించారు. చెరువులు, వరదలు, భూ రికార్డుల వంటి పలు ముఖ్యమైన సేవలను ఈ పోర్టల్ ద్వారా ప్రజలు సులభంగా పొందవచ్చు.ఈ పోర్టల్ ద్వారా ముఖ్యంగా ఇళ్లు, స్థలాలు కొనుగోలు చేసే వారికి ఎంతో ప్రయోజనం చేకూరనుంది. చెరువులు, ఇతర నీటి వనరుల సమీపంలో ఆస్తులను కొనుగోలు చేసే ముందు వాటి పూర్తిస్థాయి నీటిమట్టం (ఫీూ), బఫర్ జోన్ వివరాలను దీని ద్వారా ధ్రువీకరించుకోవచ్చు. ఇందుకోసం హెచ్ఎండీఏ లేక్స్ పోర్టల్‌కు నేరుగా యాక్సెస్ కల్పించారు. అలాగే జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని వరద, నీటి ముంపు ప్రాంతాల ప్రత్యేక మ్యాపులను కూడా ఇందులో పొందుపరిచారు.
వీటితో పాటు వాతావరణ సమాచారం, వర్షపాతం వివరాలు, హైదరాబాద్ డాప్లర్ రాడార్ సమాచారం కూడా అందుబాటులో ఉంటాయి. భూ రికార్డుల కోసం తెలంగాణ ప్రభుత్వ ‘భూ భారతి’ పోర్టల్‌కు నేరుగా లింక్ ఇచ్చారు. దీని ద్వారా సర్వే నంబర్ లేదా పట్టాదారు వివరాలతో భూ సమాచారాన్ని తెలుసుకోవచ్చు. హైడ్రా చేపడుతున్న చెరువుల పునరుద్ధరణ పనుల పురోగతి, ఫొటోలు, వీడియోలను కూడా ఈ పోర్టల్‌లో వీక్షించవచ్చు. ఏజెన్సీ అధికారిక ప్రకటనలు, అత్యవసర సహాయ సమాచారం కూడా ఇందులో లభిస్తాయి.

# పురపాలక పాలనలో ట్రాన్స్‌జెండర్లు.. అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం

హైదరాబాద్, పవర్ న్యూస్

తెలంగాణ ప్రభుత్వం మరో చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించే బిల్లుకు శాసనసభ శుక్రవారం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో పురపాలక పరిపాలనలో, విధాన నిర్ణయాల్లో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యానికి మార్గం సుగమమైంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు ‘తెలంగాణ మున్సిపాలిటీల (నాలుగో సవరణ) బిల్లు, 2026’ను సభలో ప్రవేశపెట్టారు. 2019 నాటి తెలంగాణ మున్సిపాలిటీల చట్టానికి ఈ బిల్లు సవరణలు ప్రతిపాదిస్తుంది. దీని ప్రకారం, హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) వెలుపల ఉన్న తొమ్మిది మున్సిపల్ కార్పొరేషన్లలో ఒక్కో ట్రాన్స్‌జెండర్‌ను నామినేటెడ్ సభ్యునిగా కో-ఆప్ట్ చేసుకునే అవకాశం కలుగుతుంది.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సామాజిక వివక్ష, వెలికి గురవుతున్న ట్రాన్స్‌జెండర్లను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంతో పాటు, ప్రజా జీవితంలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగానే ఈ సంస్కరణలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లుకు బీజేపీ, సీపీఐ సహా ఇతర పక్షాల సభ్యులు మద్దతు ప్రకటించగా, అనంతరం సభ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది.

# ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు: హైదరాబాద్‌లో 13 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, పవర్ న్యూస్

హైదరాబాద్‌లో వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో నగర ట్రాఫిక్ పోలీసులు కీలక ప్రకటన విడుదల చేశారు. ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఈ నెల 12 నుంచి 24వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు వెల్లడించారు. ఈ 13 రోజుల పాటు రోజూ ఉదయం 11 గంటల నుంచి భక్తుల రద్దీని బట్టి రాత్రి వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని స్పష్టం చేశారు.
ప్రధాన మళ్లింపులు ఇవే: పోలీసులు ప్రకటన ప్రకారం, పాత సైఫాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి బడా గణేష్ వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ మీదుగా మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ నుంచి ఐమ్యాక్స్ వైపు వెళ్లే వాహనాలు సచివాలయం ఎక్స్ రోడ్ మీదుగా ప్రయాణించాల్సి ఉంటుంది. అదేవిధంగా, నెక్లెస్ రోటరీ నుంచి మింట్ కాంపౌండ్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను సచివాలయం జంక్షన్, ఖైరతాబాద్ ఫ్లైఓవర్ మీదుగా అనుమతిస్తారు. నిరంకారి నుంచి ఖైరతాబాద్ రైల్వే గేట్ వైపు వచ్చే వాహనాలను పాత సైఫాబాద్ పీఎస్ జంక్షన్ మీదుగా మళ్లిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# అల్పపీడనం ఎఫెక్ట్..

## తెలంగాణలో నేడు, రేపు భారీ వర్షాలు!

హైదరాబాద్, పవర్ న్యూస్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండు రోజులు విస్తారంగా వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. శని, ఆదివారాల్లో (సెప్టెంబర్ 12, 13) రాష్ట్రంలోని ఉత్తర, తూర్పు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది.దక్షిణ ఒడిశా తీరం, వాయవ్య-పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం కేంద్రీకృతమై ఉంది. ఇది రానున్న 24 గంటల్లో మరింత బలపడి, పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ క్రమంగా విదర్భ వైపు వెళ్తుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దీని ప్రభావం రాష్ట్రంలో సెప్టెంబర్ 14 వరకు ఉంటుందని, ముఖ్యంగా 12, 13 తేదీల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది.
ఈ అల్పపీడనం ప్రభావంతో ఆదిలాబాద్, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల 50 నుంచి 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయి. మిగతా జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడతాయని, గద్వాల, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో ప్రభావం తక్కువగా ఉండవచ్చని అధికారులు తెలిపారు.ఇక రాజధాని హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, మధ్యాహ్నం లేదా సాయంత్రం వేళల్లో తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడొచ్చని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30-32 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 23-24 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా.
గత కొన్ని రోజులుగా వర్షాలు లేక ఎదురుచూస్తున్న రైతులకు ఈ వర్షాలు ఊరటనిచ్చే అంశమైనప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఉరుములు, మెరుపుల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద ఉండరాదని హెచ్చరించారు. రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇచ్చారు. సెప్టెంబర్ 15 నుంచి వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

# వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టం: భట్టి

హైదరాబాద్, పవర్ న్యూస్

రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ఆలోచన చేయబోమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడతామంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కేంద్రప్రభుత్వం దగ్గర సంతకం చేసిందని ఆయన ఆరోపించారు. మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో భట్టి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఉదయ్ పథకం కింద త్రైపాక్షిక ఒప్పందం చేసుకుందని చెప్పారు. మరోవైపు, రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని భట్టి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, దేశంలోనే తొలిసారి రూ.కోటి వరకు ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు భట్టి పేర్కొన్నారు.

# తెలంగాణ రైజింగ్-2047’ విజన్ ప్లాన్‌లో వరంగల్ జిల్లాకు ప్రత్యేక స్థానం కల్పించాలి

**కడియం శ్రీహరి**

(వరంగల్ -- పవర్) :

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన అన్ని అనుకూల వనరులు ఉన్నందున, కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని శాసనసభ ప్యానెల్ స్పీకర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ శాసనసభ సమావేశాల్లో భాగంగా ప్యానెల్ స్పీకర్ స్థానంలో ఆసీనులై సభను విజయవంతంగా నిర్వహిస్తున్న కడియం శ్రీహరి, ప్రశ్నోత్తరాల సమయంలో ఉమ్మడి వరంగల్ ప్రాంత సమగ్ర పారిశ్రామిక పురోగతిపై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందిస్తున్న ‘తెలంగాణ రైజింగ్ - 2047’ విజన్ డాక్యుమెంట్‌లో వరంగల్ ప్రాంతానికి ప్రత్యేక స్థానం మరియు అత్యున్నత ప్రాధాన్యత కల్పించాలని పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరారు.ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారి 163 (ఎన్‌హెచ్-163)ని ప్రభుత్వం ఇప్పటికే పారిశ్రామిక కారిడార్‌గా ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. వరంగల్‌కు ఆనుకుని గోదావరి నది ప్రవహిస్తుండటంతో పరిశ్రమలకు సరిపడా నీటి లభ్యతతో పాటు, సమృద్ధిగా విద్యుత్ ఉత్పత్తి వనరులు, విస్తారమైన బొగ్గు గనులు, ఐరన్ ఓర్ లభ్యత ఉన్నాయని వివరించారు.



అంతేకాకుండా ప్రతిష్ఠాత్మక మెగా టెక్స్‌టైల్ పార్క్ వరంగల్‌లో కొలువై ఉందని, త్వరలోనే వరంగల్ విమానాశ్రయం (ఎయిర్‌పోర్ట్) కూడా అందుబాటులోకి రానుండటంతో గ్లోబల్ కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు.

వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని వరంగల్ జిల్లాలో కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పరిశ్రమల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలని కడియం శ్రీహరి సభ దృష్టికి తీసుకెళ్లారు.

# ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

(వరంగల్ -- పవర్)

ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడంతో పాటు రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించే లక్ష్యంతో గీసుకొండ మండలం కోనాయమాకులలోని రైతు వేదికలో శుక్రవారం జిల్లా స్థాయి ఉద్యాన పంటల సదస్సును ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై రైతులతో నేరుగా మాట్లాడారు. ఉద్యాన పంటల సాగు, ఆధునిక సాంకేతిక పద్ధతులు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందే అవకాశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు, రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందేలా అధికారులు ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని ఆదేశించారు.రైతుల సందర్శనార్థం సదస్సు ప్రాంగణంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ అందుబాటులో ఉంచిన



ఆధునిక వ్యవసాయ పరికరాలు, వాటిని ఉపయోగించే విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ అవగాహన సదస్సులో ఆర్డీవో సుమ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, ఇతర సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్ చిత్రపటానికి ఎంపీ ఈటల రాజేందర్ నివాళులు

(చిగురుమామిడి -- పవర్)

హుస్నాబాద్ నియోజకవర్గం, చిగురుమామిడి మండలంలో ఇటీవల మృతి చెందిన మాజీ జెడ్పీటీసీ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వర్గీయ శ్రీ గీకురు రవీందర్ నివాసానికి శనివారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ వెళ్లారు. అక్కడ రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రవీందర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్‌గా, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రవీందర్ ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి బొడిగె శోభ, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి కందుల సంధ్యారాణి, జమికుంట మాజీ జెడ్పీటీసీ శ్రీ శ్రీరామ్ శ్యామ్, కటారం సింగిల్ విండో చైర్మన్ శ్రీ చల్లా నారాయణరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ జన్నాపురెడ్డి సురేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ ఎర్రబెల్లి సంపత్ రావు, నాయకులు చొప్పరి వేణు, పిట్టల రవీందర్, జీడి మల్లేష్, బండి కళాధర్, కరుణాకర్, పల్లె వెంకట్ రెడ్డి, కొమ్ము అశోక్ యాదవ్, పిల్లి సతీష్ ముదిరాజ్ తదితరులతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ తాత మధుపై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలి

**కాంగ్రెస్ పార్టీ ఎస్సి డిపార్ట్మెంట్ వరంగల్ జిల్లా చైర్మన్ చిలువేరు శ్రీనివాస్**

వరంగల్, సెప్టెంబర్ 11(పవర్ న్యూస్ ):

ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడిన కారం కులం పేరుతో దూషించినందుకుగాను మధుపై ఎస్సి ఎస్టి కేసు నమోదు చేయాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ కోరారు.ఎస్సి విభాగం రాష్ట్ర చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు శుక్రవారం ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధుపై వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్ చిలువేరు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు ఇల్లందుల సమ్మయ్య, బొమ్మెర నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య తో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**ఆత్మకూరు సీఐ బాబులాల్**



(ఆత్మకూరు --పవర్)

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని ఆత్మకూరు సీఐ జి. బాబులాల్ సూచించారు. గురువారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో మండలంలోని వివిధ గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

?ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రతి గణేష్ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపం ఏర్పాటు చేసే స్థలానికి సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని తెలిపారు.

?ఉత్సవాల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, స్పీకర్లను కేవలం రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, జూదం లేదా ప్లేయింగ్ కార్డ్స్ వంటి అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వరాదని హెచ్చరించారు. ప్రతి మండపం వద్ద పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.?ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని, తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్ ద్వారా గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సీఐ బాబులాల్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పవర్
శనివారం 12 సెప్టెంబర్ 2026

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి

(పాలకుర్తి -- పవర్)



అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని ఆయన కార్యాలయంలో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం మరియు పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో ఇరువురు నేతలు సానుకూలంగా చర్చించారు.

## తంపుల మోహన్ తల్లికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

(వర్ధన్నపేట -- పవర్)



?హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఐనవోలు మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు తంపుల మోహన్ తల్లి గారైన ఈశ్వరమ్మ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ శనివారం మోహన్ నివాసానికి చేరుకుని, ఈశ్వరమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తంపుల మోహన్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన అరూరి రమేష్, ఈశ్వరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ సాధనలో 'పోషణ మాసం' కీలక పాత్ర: కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి

(హన్మకొండ -- పవర్)



మాతా, శిశు మరణాలను నివారించడంతో పాటు ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా ప్రభుత్వం పోషణ మాసం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (KUDA) చైర్‌పర్సన్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో "పోషణ మాసం - 2026" కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి 'పోషణ మేళా'ను సమీకృత కలెక్టరేట్ సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్‌పర్సన్ శ్రీమతి గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ పాల్గొని గర్భిణులకు సాంప్రదాయ బద్ధంగా "శ్రీమంతం" నిర్వహించి శ్రీమంతపు సారెను అందజేశారు. అలాగే 7 నెలలు నిండిన చిన్నారులకు "అన్నప్రాసన" కార్యక్రమాన్ని ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఐఔ విశ్వజ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య, DRDO, DYSO, ఆయుష్ ఖావీ, జణూాలు, పోషణ్ అభియాన్ టీమ్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# Purification with Turmeric Water Because Dalits Visited the House? This Is an Insult to the Self-Respect of Dalits

**– Dr. Perumandla Ramakrishna**

**– Our Fight Will Not Stop Until KCR, KTR and Harish Rao Apologise Publicly**



**Warangal, September 11:** Senior Congress leader and State Honorary President of Madiga Hakkula Dandora, Dr. Perumandla Ramakrishna, strongly condemned the act of carrying out a purification ritual with turmeric water because Dalits had visited the house, calling it a deeply insulting act against the dignity and self-respect of Dalits.At a press conference held at the District DCC Office, DCC President Inugala Venkatrami Reddy, Warangal District President Ayub, and TPCC Official Spokesperson Manavatha Rai attended as chief guests and strongly condemned the purification ritual.Dr. Ramakrishna made it clear that such acts that insult the dignity and self-respect of Dalits will not be tolerated. He warned that Madiga Hakkula Dandora will continue statewide protests until KCR, KTR and Harish Rao publicly apologise."Whether it takes a month, a year or even two years, our fight for the dignity and self-respect of Dalits will continue," Dr. Perumandla Ramakrishna declared.

# మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోలీస్–ప్రజల భాగస్వామ్యంతో 'సంఘమిత్ర' ప్రారంభం

## వరంగల్ సీపీ ఎన్. శ్వేత, ఐపీఎస్

## ప్రతి మహిళా ఒక 'సంఘమిత్ర'గా మారి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామి కావాలి – సీపీ శ్వేత



(హన్మకొండ -- పవర్):

మత్తు పదార్థాలు, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యువత, మహిళలు, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ -- ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన 'సంఘమిత్ర' కార్యక్రమాన్ని శుక్రవారం హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా ప్రారంభించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు చెందిన రిసోర్స్ పర్సన్స్, ఆఫీస్ బేరర్స్, మెప్మా సభ్యుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా 1,000 మంది సభ్యుల ఆధారంగా సుమారు 1.60 లక్షల మంది సభ్యులకు, వారి ద్వారా జిల్లాలోని ప్రతి కుటుంబానికి డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని చేరవేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ గారు మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. తల్లుల పాత్ర అత్యంత కీలకం: ప్రతి తల్లి తన పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రవర్తనలో మార్పులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వారితో మాట్లాడాలన్నారు. సమాచారం అందిస్తే రివార్డులు: డ్రగ్స్, గంజాయి వినియోగం, విక్రయం, సరఫరా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచి రివార్డులు అందజేస్తామని చెప్పారు. కౌన్సెలింగ్ ఒ వైద్య సహాయం: డ్రగ్స్‌కు బానిసైన వారిని దూరం పెట్టకుండా కౌన్సెలింగ్, వైద్య సహాయం, కుటుంబ సహకారం అందించి తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావచ్చన్నారు. "మను యువతను కాపాడుకోవడం మనందరి బాధ్యత.. డ్రగ్స్‌కు చీూ చెప్పండి

-- జీవితానికి జూూ చెప్పండి" అని సీపీ శ్వేత పిలుపునిచ్చారు.

హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ గారు మాట్లాడుతూ మహిళా సంఘాలకున్న బలమైన నెట్‌వర్క్‌ను డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి వినియోగించాలని, పిల్లలు డబ్బులు అడిగినప్పుడు వాటిని దేనికి ఖర్చు చేస్తున్నారో గమనించాలని సూచించారు. సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత గారు మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు పడిన వ్యక్తుల్లో కనిపించే లక్షణాలు, వ్యసనం నుంచి బయటపడేలా సహాయపడే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని, టీ–నాబ్ (౧+ చీూదీ) ద్వారా డి–అడిక్షన్ చికిత్స అందించవచ్చని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గతంలో డ్రగ్స్ బానిసై కోలుకున్న వ్యక్తి తన అనుభవాలను పంచుకోగా, ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థినులు అవగాహన స్కిట్ ప్రదర్శించారు. ఈ సమావేశంలో ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్డీఏ పీడీ శ్రీను, మెప్మా పీడీ రాజేశ్వర్, ఏసీపీలు నర్సింహారావు, ప్రశాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**



# రితికా క్యూట్ పోజులు



టాలీవుడ్ యంగ్ అండ్ బ్యూటిఫుల్ హీరోయిన్ రితికా నాయక్ తాజాగా షేర్ చేసిన క్లోజప్ ఫొటోలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. వేవీ కర్లీ హెయిర్, సహజమైన లుక్, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో రితికా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ముద్దుగా పెదవులు తిప్పుతూ ఇచ్చిన పోజులు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. దీంతో ఈ పిక్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. తాజా ఫొటోషూట్‌లో రితికా క్రీమ్ కలర్ పోల్కా డాట్ హాల్టర్ నెక్ టాప్‌లో కనిపించింది. మెడ చుట్టూ హైనెక్ టై ప్యాటర్న్‌తో ఉన్న ఈ స్టైలిష్ అవుట్‌ఫిట్ ఆమెకు ట్రెండీ సమ్మర్ వైబ్‌ను తీసుకొచ్చింది. గోల్డ్ కలర్ హూప్ ఇయర్ రింగ్స్ లుక్‌కు మరింత ఆకర్షణను జోడించాయి. సింపుల్ మేకప్, నేచురల్ లుక్, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో రితికా ఫొటోల్లో మరింత ఆకట్టుకుంది. ఈ పిక్స్‌ను చూసిన అభిమానులు లైకులు, కామెంట్లతో సందడి చేస్తున్నారు.

## కలర్‌ఫుల్ చీరలో
# దేవకన్యలా నభా

### రూటు మార్చేసిన ఇస్మార్ట్ బ్యూటీ

'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్న నభా నటేష్.. తాజాగా చీరకట్టులో సందడి చేసింది. సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫొటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. సంప్రదాయ దుస్తుల్లో నభా ఇచ్చిన స్టైలిష్ పోజులు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఫ్లోరల్ ప్రింట్ చీరలో మెరిసిన భామ: తాజా ఫొటోషూట్ కోసం నభా నటేష్ డార్క్ పర్పుల్ బ్యాక్‌గ్రౌండ్‌కు సరిపోయేలా రెడ్, ఆరెంజ్ రంగుల ఫ్లోరల్ డిజైన్ ఉన్న లైట్‌వెయిట్ జార్జెట్ చీరను ఎంచుకుంది. సన్నని జరీ బోర్డర్‌తో ఉన్న ఈ చీరకు డీప్ పర్పుల్ స్లీవ్‌లెస్ క్రాప్ బ్లౌజ్‌ను జత చేసింది. సంప్రదాయ, ఆధునిక శైలుల కలయికతో నభా లుక్ ఆకట్టుకుంటోంది. చిరునవ్వుతో ఆమె ఇచ్చిన పోజులు సోషల్ మీడియాలో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.




## పవర్ సూట్‌లో
# కియారా అద్వానీ

### స్టైల్‌కు కొత్త డెఫినిషన్

బాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్థాయిలో తన నటన, అందంతో ఆకట్టుకుంటున్న అగ్ర నటి కియారా అద్వానీ.. తాజాగా పవర్ సూట్‌లో ఉన్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. గ్లామరస్ దుస్తులతోనే కాకుండా రాయల్ కార్పొరేట్ లుక్‌లోనూ మెప్పించగలనని నిరూపిస్తూ ఆమె ఇచ్చిన పోజులు ఆకట్టుకుంటున్నాయి. కాన్ఫిడెంట్ లుక్, ఎలిగెంట్ స్టైల్‌తో ఉన్న ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తాజా ఫొటోషూట్ కోసం కియారా అద్వానీ బేజ్ కలర్ త్రీపీస్ పవర్ సూట్‌ను ఎంచుకుంది. సింగిల్ బ్రెస్ట్ బ్లేజర్, వినెక్ బటన్‌డౌన్ వెస్ట్‌కోట్, వైడ్‌లెగ్ ట్రౌజర్స్‌తో స్టైలిష్‌గా కనిపించింది. వైట్ కాలర్డ్ షర్ట్, స్లిమ్ టై, మ్యాచింగ్ హీల్స్‌తో తన లుక్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చుకుంది. బోల్డ్, క్లాసీ లుక్‌లో కియారా ఇచ్చిన పోజులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.






# గ్రీస్‌లో వయ్యారాలు

### మైకోనోస్‌లో మెరిసిన ప్రగ్యా జైస్వాల్

గ్లామరస్ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్‌కు తెలుగు ప్రేక్షకుల్లో ప్రత్యేక పరిచయం అవసరం లేదు. 'కంచె' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ భామ.. అందం, అభినయంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. సినిమాల పరంగా కాస్త నెమ్మదించినా.. సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్‌గా ఉంటోంది. వరుస ఫొటోషూట్లతో అభిమానులను అలరిస్తోంది. తాజాగా గ్రీస్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం మైకోనోస్‌లో విహరిస్తున్న ప్రగ్యా.. అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ఫొటోలకు పోజులిచ్చింది. 'హలో మైకోనోస్' అంటూ లవ్ ఎమోజీలతో ఈ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. దీంతో అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అభిమానులు, నెటిజన్లు లైకులు, కామెంట్లతో సందడి చేస్తున్నారు.

ఈ వెకేషన్‌లో ప్రగ్యా ధరించిన డిజైనర్ దుస్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 'స్టూడియో వెరాండా' డిజైన్ చేసిన అవుట్‌ఫిట్‌లో ఆమె స్టైలిష్‌గా కనిపించింది. 'ఐ జ్యువెలరీ' ఇయర్ రింగ్స్, 'ఐ మోడ్' సన్‌గ్లాసెస్, 'ఫ్లటర్ ఫుట్‌వేర్'తో లుక్‌ను మరింత ట్రెండీగా మార్చుకుంది. స్టైలిస్ట్ నటాషా బోత్రా పర్యవేక్షణలో మిచెలా, మౌస్మి మిత్రాల బృందం ప్రగ్యాను ప్రత్యేకంగా స్టైల్ చేసింది. గ్రీస్ అందాల నడుమ ప్రగ్యా జైస్వాల్ ఫొటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.



## రాయల్ లుక్‌లో
# కరీనా కపూర్

### డిజైనర్ దుస్తుల్లో మెరిసిన బాలీవుడ్ బ్యూటీ

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. షీర్ డిజైన్‌తో కూడిన ఎంబ్రాయిడరీ దుస్తుల్లో రాయల్ లుక్‌లో మెరిశారు. సంప్రదాయ హంగులు, ఆధునిక ఫ్యాషన్ కలగలిసిన ఈ డిజైనర్ ఎన్‌సెంబుల్‌లో కరీనా ఎంతో గ్రేస్‌ఫుల్‌గా కనిపించారు. మెరిసే ఎంబ్రాయిడరీ, డిజైనర్ దుపట్టా, అందుకు తగిన ఆభరణాలు ఆమె లుక్‌కు మరింత రాయల్ టచ్ ఇచ్చాయి. సొగసైన పోజులతో కరీనా పంచుకున్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.